బూచాళ్ళు!

సి.వి. సర్వేశ్వరశర్మ
సి. యస్. సోమయాజులు

'అమ్మా! అన్నం పెట్టండి తల్లీ' అరుస్తున్నాడు చిక్కగా అలుముకున్న చీకటిలోంచి దూరం నుండి దూసుకు వస్తున్న అరుపు

'వచ్చేశాడు బూచాడు!' అమ్మమ్మ అమ్మతో అంటోంది తను వినాలని

ఏం చేస్తాడు అమ్మమ్మా! బూచాడు?" తను అడిగింది

'అల్లరి చేసిన వాళ్ళను తన సంచీలో వేసుకెళ్ళి పోతాడు పగలు అన్నం తినడానికి పేచీ పెడితే రాత్రికి వాడు తెలుసుకుని వస్తాడు' అమ్మమ్మ చెబుతోంది

పెద్ద కళ్ళు చేసుకుని తను వింటోంది

అమ్మ తన పనిలో ఉంది

అమ్మమ్మను తను కౌగలించుకుని ఉండి పోయింది

అమ్మమ్మ వాళ్ళింటికి వెళ్ళిపోయింది

అన్నం తినడానికి మారాం చేస్తే అమ్మ బూచాడి గురించి జ్ఞాపకం చేసేది

అమ్మా నాన్నతో సినిమాకు వెడితే

బూచాడు ఎదురయితే నాన్నగారు తన్నేస్తారు

అమ్మ చెప్పేది తను వినేది

రోజులు గడిచే కొద్దీ ధైర్యంగా బయట తిరిగి రావాలని ఉండేది.

అవసరాన్ని బట్టి అమ్మ మాట్లాడేది కాదు

ధైర్యంగా వెళ్ళి వీధి దీపాల కాంతిలో చక్కగా తిరిగి రాగలిగేది

అప్పుడు కూడా 'అమ్మా! అన్నం ' కేక వినబడితే గుండె గతుక్కుమనేది తనకు

పదేళ్ళ వయసు వచ్చేసరికి తల్లి నిచ్చెన మీద ఎటో వెళ్ళిపోయింది.

నాన్న కళ్ళల్లో నీళ్ళు తనకు బాగా గుర్తుకు వస్తాయి తర్వాత తెల్సింది అమ్మ ఇంక తిరిగి రాదని· తన కోసం నాన్న మళ్ళీ కొత్త అమ్మను తీసుకు రాలేదు

అమ్మమ్మ కొన్నాళ్ళుంది. అకస్మాత్తుగా ఆవిడ అమ్మ వెళ్ళిన చోటుకే వెళ్ళిపోయింది

అమ్మమ్మ పెంపకంలో తను నేర్చుకున్నది

మగాళ్ళు చాలా మంది బూచాళ్ళే

ఒక్కడే యువరాజు

అతడే పెళ్ళికొడుకు

తను చదువుకుంది అమ్మమ్మ మాటలు అప్పుడప్పుడు జ్ఞాపకం వస్తే తనకు భలే నవ్వు వస్తుంది

తనకేసి ఎంతో తృప్తిగా చూసుకుని సంతోషించే నాన్నంటే తనకు చాలా ఇష్టం

నాన్న రైల్వేలో ఇప్పుడు సీనియర్ ఎకౌంట్సు ఆఫీసరు దేనికి లోటు లేదు అమ్మలేని లోటు తప్ప ఎమ్ ఎ పాసయిన తనకి మంచి సంబంధం చూసి యువరాజును తీసుకు వచ్చారు నాన్న

యువరాజు ఇంజనీరు హైదరాబాద్‌లో ఉద్యోగం చిన్ననాటి నుండి పెరిగిన విశాఖను, పెంచిన నాన్నను వదలి యువరాజుతో వెళ్ళాలంటే మనసులో ఏదో తెలియని శూన్యం

యువరాజు తనను యువరాణిగా చూసుకున్నాడు

తెల్లచీర మల్లెపువ్వు మూడునెల్లు విరబూసి విహరించాయి

నాన్న వచ్చారు సరదా పడింది యువరాజు వెళ్ళమన్నాడు విశాఖ వచ్చింది త్వరగా తిరిగి రావాలని చెవులో రహస్యంగా యువరాజు చెప్పాడు

అతని రహస్యం చెవులో చెప్పినా గుండెల్లో గుచ్చుకున్నాయి ఆ మాటలు

పది రోజులు విశాఖలో గడిపింది తను హైదరాబాద్ యువరాజు దగ్గరకు వెళ్ళిపోవాలి కొత్త పెళ్ళికూతురు కోరింది.

నాన్న ఏం మాట్లాడలేదు ఏదో బాధ పడుతున్నట్లు కన్పిస్తున్నాడు. ఎదురుగా కూర్చుని ఏమిటన్నట్లు చూసింది తను

మెల్లిగా నాన్న చెప్పాడు అర్జంటుగా మర్నాడు క్యాంపుకు వెళ్ళాలని.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కిస్తే తను హైదరాబాద్ వెళ్ళగలనని తండ్రిని ఒప్పించింది. అల్లుడు యువరాజుకి టెలిగ్రాం ఇస్తే స్టేషన్‌కు వస్తారని చెప్పింది.

'రిజర్వేషన్ దొరకదు ఎలా?'

'ఏదోలా ప్రయత్నించాలి తప్పదు' తను ఒత్తిడి చేసింది ఎమ్ ఎ చదివిన అమ్మాయి ఆ మాత్రం ప్రయాణం చేయలేదా?

తను వేసిన ప్రశ్నకు తండ్రి మారుమాటాడకుండా ప్రయాణానికి అంగీకరించాడు

ఫస్టుక్లాసులో ప్రయాణం తనకు ఇష్టం లేదంది. తన కోరికను కాదన లేని నాన్న టికెట్ కొని స్పాట్ రిజర్వేషన్. ఏదో టికట్ కాన్సిలయితే సంపాదించాడు.

నాన్న పెద్ద ఆఫీసరు, మంచివారు కావడం వల్ల పరపతి నుపయోగించి క్రింద బెర్తు తనకు వచ్చేటట్లు చూశారు

నాన్నకు తను ఇలా ఒంటరిగా వెళ్ళడం ఇష్టం లేదు చాలా జాగ్రత్తలు చెప్పారు యువరాజు దగ్గరకు వెళ్ళే సంబరంలో నాన్న చెప్పే జాగ్రత్తలన్నీ అజాగ్రత్తగానే వింది తను

రైలు బయలుదేరింది వేగం అందుకుంది చప్పుడు తమాషాగా వినిపిస్తోంది ఊళ్ళు వెనక్కి వెళ్ళిపోతున్నాయి

వెలుగు కూడా క్రమంగా తగ్గిపోతోంది

రైలు పెట్టెలో లైట్లు వేశారు

పాత విషయాలన్ని గుర్తుకు వచ్చిన అరుణకు ఎందుకో ఒక్కసారి భయం ఆవరించినట్లయింది

చీకటి పడుతోంది ఎదురు బెర్తు ఖాళీ

తన ప్రపంచంలో తనుంది ప్రక్క సీట్లో మామ్మగారు ఉన్నారు అరుణ ఆమె వైపు చూసింది

మామ్మగారు కాస్త కలివిడి స్వభావం గలవారులా ఉన్నారు మాట కలిపారు పేరు ఊరు మంచి చెడ్డలు వాయించేశారు కాలక్షేపంగా ఉందని తనూ సరదా పడింది

మామ్మగారితో నిడదవోలు వరకూ కాలక్షేపం ఉంటుంది రాజమండ్రి వచ్చింది ఎదురు సీటులో ఆరడుగుల మనిషి బెడ్డింగు పరుస్తున్నాడు తను చూసింది కాని మామ్మగారి కబుర్ల హడావడిలో ఉండిపోయింది

రైలు కదలింది మాటల సందడిలో నిడదవోలు వచ్చేసింది ఎన్నో జాగ్రత్తలు చెబుతూ మామ్మగారు రైలు దిగింది

బెర్తు మీద పడుకుంది ఏమి చెయ్యాలో తోచటం లేదు మొదటిసారి యువరాజుతో హైదరాబాద్ వెళ్ళినపుడు ఎన్నో మధురమైన మాటలతో హృదయాలు పరస్పరం కలుపుకుంటూ అదొకరకమైన హాయితో నిండిన ప్రయాణం

ఇప్పుడు ఈ ప్రయాణం ఆ హాయి వస్తుందని చేస్తోంది ఏదో పుస్తకం చదువుతున్నట్లు నటిస్తోంది కళ్ళయితే పుస్తకం వైపు ఉన్నాయి ఆలోచనలు ఎప్పుడో హైదరాబాద్ వెళ్ళిపోయాయి

ఉన్నట్టుండి ఎదుటి బెర్తు వైపు చూసింది ఆరడుగుల మనిషి నల్లటి గెడ్డం మెలి తిరిగిన కండలు పెద్ద పెద్ద కండ చీమల్లాంటి కళ్ళు తనకేసి చూస్తున్నాయి

గుండె ఆగినంత పనయింది

తన శరీరాన్ని ఎక్సురే కళ్ళతో చూస్తున్నాడు

వాడి ముఖం చూస్తే ఎంతటి పనినైనా ఆలోచించ కుండా చేసేస్తాడని అనిపించింది

రెప్ప వాల్చకుండా తన వైపు చూస్తున్నాడు

అరవాలనిపించింది

రైలు చప్పుడులో ఎవరకు వినిపిస్తుంది

బయట చాలా చీకటి, రైలు కూత నక్కకూతలా వినిపిస్తోంది తనకు.

ఏక్షణాన తనను అతడు ఏం చేస్తాడో?

చదువుతున్న వీక్లీ కొంచెం ప్రక్కకు తప్పించి చూసింది

తాళం చెవుల రింగులో బహుశా చాకు అయి ఉంటుంది కన్పించింది. తల క్రింద బెడ్డింగ్ చొరుగులో మెరుస్తూ ఉన్నట్లు ఏదో గుర్తించింది.

అదేమిటో? ఈ రాత్రి వీడి వల్ల గండం ఉందేమో? భయం భయంగా ఉంది.

కాలు దగ్గరకు ముడుచుకుందా మనుకుంటోంది. కాళ్ళు స్వాధీనంలో ఉన్నట్లు లేవు.

మధ్యమధ్యలో రైలు పెట్టె ఉయ్యాలా ఊగినట్లు ఊగుతోంది.

బెడ్డింగు చొరుగు లోంచి సీసా బయటకు లాగాడు. మూత తిప్పాడు. తను స్పష్టంగా చూస్తోంది. సినిమాల్లో చూసింది. తనకు గుర్తు అది విస్కీ సీసా. విస్కీ త్రాగుతున్నాడు.

తనకు దిక్కెవరు. ప్రక్క వారెవరితోను పరిచయం లేదు. నాన్నను ఒప్పించింది. ఎమ్. ఎ. ఎందుకొచ్చిన చదువు. తను ఆడపిల్ల అబల. మారాం పెట్టింది.

అందుకే అమ్మమ్మ ఏనాడో చెప్పింది.

బూచబ్బాయిగా బూచాడు వచ్చేశాడు.

తనకీ శాస్తి జరగాలి. అనుభవించాలి. తనని తను నిందించుకుంటోంది.

బూచబ్బాయి త్రాగాడు చాలా గట్టిగా దగ్గాడు నవనాడులు క్రుంగిపోతున్నాయి.

రైలుకు ప్రాణం లేదు భయంలేదు అందుకే



చీకట్లో ఎందరో ప్రాణులను తనతో నిర్భయంగా తీసుకెళ్ళి పోతోంది యువరాజుకు తనింక ఉండదు తన బ్రతుకు అయిపోయింది.

కళ్ళు మూతలు పడుతున్నాయి. భయం తరిమేస్తోంది.

ఉన్నట్టుండి రైలు వేగం తగ్గిపోయింది. ఎదుటి బెర్తు మీద బూచబ్బాయి కదలిక వేగం పెరిగిపోయింది. రైలు ఆగింది. బూచబ్బాయి మళ్ళీ సీసా తీసి త్రాగాడుతూలాడు. తను మళ్ళీ ప్రాణాలు కోల్పోయా యన్నంత భయంలోకి దొర్లింది. రైలు కదిలింది.

వెక్కి ముఖం మీద పడిపోయింది. ముఖం మీద చెమటలు పడుతున్నట్లనిపిస్తోంది. జల్లంతా తిమ్మిరిగా స్పృహ కోల్పోయినట్లనిపిస్తోంది.

ఎవరి నిద్రలో వారున్నారు. ఈ శాపం తనకే ఆపద ఎలా వస్తుందో ఊహించ లేక పోతోంది.

బూచబ్బాయి చాకు మీద చెయ్యివేశాడు.

ప్రాణాలు పోయినట్లనిపించింది. కాని నిష్కారణంగా ఈ బూచబ్బాయి చేతిలో పడిందితను.

నిర్భయంగా ఉండాలి. గుండె దిటవు చేసుకుంది. స్పష్టంగా తనకేసే చూస్తున్నాడు. మధ్యలో వెకిలి నవ్వు నవ్వుతున్నాడు.

తన పెట్టె మీద వాడి చూపు ఉంది. వెధవ పెట్టె పోతే పోయింది. తనను ఏమి చేయకుండా వదిలేస్తే బాగుండును.

బూచబ్బాయి దగ్గాడు.

దగ్గుతున్నది బూచబ్బాయి అయినా తనకు ప్రాణాలు పోతున్నంత పనవుతోంది.

చెప్పలేదు భరించలేదు ఈ బాధ తను ఎలా?

గడియారంలో ముళ్ళు వాటి వేగంతో తిరుగుతున్నాయి. రైలు ఎప్పటిలాగే వెళ్ళి పోతోంది.

విజయవాడ స్టేషన్ దాటిన గుర్తుంది.

భయం ముసుగులో తెలీకుండా సుఖమెరుగని నిద్ర ముంచేసింది.

రైలు ఆగింది. ప్రయాణీకుల కదలికకు మెలుకవ వచ్చింది.

అలలు అలలుగా గుర్తుకు వస్తోంది. తను హైదరాబాద్ వెడుతున్నట్లు జ్ఞాపకం వచ్చింది. రైలు కదలింది.

స్టేషను కాదు. సిగ్నల్ ఇవ్వక అవుటర్‌లో ఆగింది. స్టేషన్ వచ్చింది. వరంగల్. తనకు తెలీకుండా రెండు మూడు గంటలు నిద్రపట్టింది.

ఏమీ ప్రమాదం జరిగనట్లు లేదు.

బూచబ్బాయి బెర్తు మించి లేచి నుంచున్నాడు. బెడ్డింగ్ చొరుగులోంచి సీసా తీశాడు.

పబ్లిక్‌గా తాగుతాడన్నమాట. వీడిని అదుపు చేసే వారు ఎవరూ లేరన్నమాట మళ్ళీ అరుణకు భయం వేసింది.

బూచబ్బాయి గబగబా అడుగులు వేసుకుంటూ ఫ్లాట్‌ఫారమ్ మీద దిగాడు.

కిటికి తలుపు పైకెత్తింది. ప్లాట్‌ఫారమ్ మీద విద్యుద్దీపాల కాంతి పగటి వెలుతురులా ఉంది.

బూచబ్బాయి నీళ్ల పంపు దగ్గరకు వెళ్ళాడు. సీసాలో నీళ్ళు పడుతున్నాడు.

అరుణలో భయం ఎగిరిపోయింది. ఎంత భ్రమ

అధిక్షేపం చేసిన ఉపకృతి



అధిక్షేపం చెడ్డ గుణమే. మనం ఎవరినీ అదిక్షేపించి, వారి మనస్సుకు నొప్పి కలిగించకూడదు. ఒకరు మనల్ని అధిక్షేపిస్తే మన మనస్సుకు నొప్పి కల్గినట్లే పైవారికీ బాధ కలుగుతుందని గ్రహించాలి. అయినా కొన్ని సందర్భాలలో బాధ పడడం కూడా మేలు కలిగిస్తుంది. ఆ నొప్పి వల్ల పట్టుదల కల్గి ఘన కార్యాలు సాధించవచ్చు. పెద్దిభట్టు సంపన్న విద్వాంసుని బిడ్డడు. ఎంతో ముద్దుగా పెరిగాడు. తెలివితేటలు, తోడి బాలురతో ఆటల మూలంగా రాణించలేదు. చదువు అబ్బలేదు. పదహారేళ్లకే పెళ్లి కూడా అయింది. భార్య పన్నెండేళ్లది. అయినా ఆమె తండ్రి చిన్నప్పట్నించీ విద్య బోధించి, సంస్కృతంలో చక్కని జ్ఞానం కలిగేటట్లు చేశాడు. తొలి పండుగకు పెద్దిభట్టు అత్తవారింటికి వెళ్లాడు. అక్కడున్న మూడు రోజుల్లోనూ, అతడు చదువు రానివాడని అత్తవారింట్లో అందరూ గ్రహించారు. భార్య అతణ్ణి చూచి "పాలాశకుసుమం" అని నవ్వి వెళ్లిపోయింది.

ఊరికి తిరిగి వచ్చాక మిత్రులు, అత్తవారింటి విశేషాలు అడిగారు. తన్ను తన భార్య "పాలాశకుసుమం" అని ప్రశంసించి సంతోషించినట్లు చెప్పగా, తెలివైన మిత్రుడొకడు నవ్వి "పాలాశ కుసుమం అంటే మోదుగు పువ్వు. పువ్వు బాగా ఉన్నా వాసన ఉండదు. ఆ నిర్గంధ కుసుమం లాగే నువ్వు విగ్రహం బాగా ఉన్నా విద్య శూన్యమని అధిక్షేపించింది. నీవేమో పొగిడిందని అనుకుంటున్నావు" అన్నాడు.

తన భార్యయే తన్ను అధిక్షేపించినందుకు పెద్దిభట్టుకు కోపంతో పాటు పౌరుషం కలిగి, ఎవ్వరికీ చెప్పకుండా కాశీకి వెళ్లిపోయినాడు చదువు కోసం. అతని కోసం కన్నవారూ, అత్తవారూ కూడా చాలా చోట్ల వెతికి వెతికి నిరాశ చేసుకున్నారు. పెద్దిభట్టు పదేళ్లు కాశీలో విద్య నేర్చి గట్టి పండితుడైనాడు. తర్వాత స్వదేశానికి వస్తూ, మొదట అత్తవారింటికి వెళ్లి భార్యకు సమాధానం చెప్పాలని సంకల్పించుకొని, పోలిక తెలియకుండా గడ్డాలు, మీసాలు పెంచుకొని ఒక రాత్రి అత్తవారి ఊరు చేరి, చీకట్లో అత్తవారి యిల్లు చేరి "పర దేశిని. ఈ రాత్రి భోజనం పెడతారా?" అని అత్తగారిని అడిగాడు. ఆమె జ్వరంతో బాధపడుతున్నా "అలాగే" అని కుమార్తెకు వంట పని అప్పగించింది. కూతురు కూర, చారు చేసిందిగాని చారులో ఉప్పు తక్కువ అయింది. వడ్డన చేస్తున్నప్పుడు అత్తగారు దగ్గర కూర్చుని "బాబూ! అమ్మాయి ఎలాగో వంట చేసింది, సర్దుకోండి. చారు బాగుందా!" అని అడిగింది. పెద్దిభట్టు "చారు చారుతరం భాతి, హింగూ జీర సమన్వితమ్, కించిల్లవణ లోపేన పాలాశ కుసుమం యథా" అన్నాడు! ఇంగువ, జీలకర్ర వేసిన చారు చక్కగానే ఉంది. కాని, ఉప్పు తక్కువయినందు వల్ల మోదుగు పువ్వులా ఉంది" అన్నాడు. అప్పుడు, అతని భార్య, తన భర్తయే అని అతన్ని గుర్తించి నిర్ఘాంతపోయింది. ఇన్నాళ్లకు అతడు- మహా విద్వాంసుడై వచ్చినందుకు అంతా సంతోషించారు- అతని భార్య తలవంచుకున్నది.

-బులుసు వేంకట రమణయ్య

పడింద తను అన్పించింది.

బూచబ్బాయి తన బెర్తు దగ్గరకు వచ్చాడు.

తన బెర్తు పై బెర్తులో పడుకున్న పిల్లాణ్ణి లేపాడు. వాడు బద్ధకంగా లేచాడు. బూచబ్బాయి బెర్తు మీద కూర్చుని బెడ్డింగులో సామాన్లు సర్దు కుంటున్నాడు.

బూచబ్బాయి తనకేసి చూస్తున్నాడు.

'మంచినీళ్లు కావాలా?' బూచబ్బాయి అడుగు తున్నాడు.

'వీడి కెంత ధైర్యం' అన్పించింది అరుణకు.

'అక్కర్లేదు' పై బెర్తు మీదున్న కుర్రాడు

బూచబ్బాయి!

అంటున్నాడు.

అరుణ తెల్లబోయింది.

'రాత్రి ఆవకాయ వేసుకుని అన్నం తిన్నాను. ఎంత దాహం వేసిందో సీసాతో మళ్లీ నీళ్లు పట్టాను' బూచబ్బాయి కుర్రాడితో చెబుతున్నాడు.

ఈ సారి అరుణకు మతిపోయింది. బూచబ్బాయికి మెల్ల కన్నుందన్న మాట.

చచ్చిపోయిన అమ్మమ్మ మీద అరుణకు చెప్పలేనంత కోపం వచ్చింది.

పసితనంలో తన మనసులో బూచాడు గురించి లేనిపోని భయాలు కల్పించింది. అవి ముద్రగా నిలచి పోయాయి. ఈ ప్రయాణంలో మానసికంగా భయంతో తానెంత నలిగిపోయింది.

తనకు పిల్లలు పుడితే భయం గురించి చెప్పినా ఈ సమాజంలో ధైర్యంగా బ్రతికే ధైర్యం కూడా వాళ్లకి నేర్పాలని నిర్ణయించుకుంది.

రైలు కూత కోడి కూతలా కూసింది. చీకటి తొలగి వెలుతురు వచ్చే ప్రయత్నం చేస్తోంది ప్రకృతి తెల్లారుతూ. యువరాజు సన్నిధిని జేరాలని అరుణ ఉవ్విళ్లూరుతోంది. □